క్లుప్తంగా

ప్రతి విద్యార్థిలో టాలెంట్ ఉంటుంది

● పలాస ఆర్డీవో భరత్‌నాయక్



విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న భరత్‌నాయక్

కంచిలి: ప్రతీ విద్యార్థిలో చదువుతోపాటు మరో టాలెంట్ దాగి ఉంటుందని పలాస ఆర్డీవో డాక్టర్ భరత్‌నాయక్ అన్నారు. దాని పైనే వారికి ఆసక్తి ఉంటుందని చెప్పారు. దాన్ని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించగలిగి ప్రోత్సహించాలన్నారు. కంచిలిలో జీఎంజీ పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఎక్స్‌పోను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. తన చిన్నప్పటి అనుభవాలను వివరించారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంఈవోలు ఎస్.శివరాంప్రసాద్, కె.చిట్టిబాబు, హెచ్ఎం శౌరి పోలాంకి, కరెస్పాండెంట్ ఫాతిమా మేరీ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం వాహనాలకు జీపీఎస్ పరికరాలు



వాహనాలకు జీపీఎస్ పరికరాలు ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

కంచిలి: మండల పరిధిలో ఈ ఖరీఫ్ కాలంలో పండిన ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేసిన వాటిని మిల్లులకు తరలించేందుకు ఉపయోగించే వాహనాలకు వ్యవసాయశాఖ సిబ్బంది జీపీఎస్ పరికరాలను అమర్చారు. బుధవారం 16 వాహనాలకు జీపీఎస్ ఏర్పాటు ప్రక్రియను చేపట్టారు. వీటి ద్వారా పూర్తి పారదర్శకంగా ధాన్యం తరలింపును చేపట్టనున్నట్లు మండల వ్యవసాయధికారి బి.ధనుంజయ తెలిపారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

కంచిలి: బెల్లుపడ గ్రామానికి చెందిన అయిధం రాజు (56) ఇటీవల మృతిచెందారు. దీంతో మృతుని కుటుంబాన్ని స్థానిక ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. ఆయనతోపాటు మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, స్థానిక సర్పంచ్ అయిధం జయరాం, వైఎస్సార్‌సిపి నేత మెండ ప్రకాశరావు ఉన్నారు.

ఎస్ఎస్‌సీ మోడల్ టెస్ట్ పేపర్లు ఆవిష్కరణ

కంచిలి: మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులకు ఎస్ఎస్‌సీ మోడల్ టెస్ట్ పేపర్లను యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖాధికారి ఎస్.శివరాంప్రసాద్ చేతులమీదుగా బుధవారం ఆవిష్కరించారు.సంఘ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు సుదర్శన్ బెహరా, మండల శాఖ అధ్యక్షుడు మురళీనాయక్, ప్రధాన కార్యదర్శి నల్లాన రవి, గౌరవ అధ్యక్షుడు త్రినాథ్ సాహు, కోశాధికారి టి.త్రినాథ్, సీనియర్ సభ్యుడు ఎస్.వెంకటరావు పాల్గొన్నారు.

నాలుగో విడత ఆసరాకు సన్నాహాలు

ఇచ్ఛాపురం రూరల్: వైఎస్సార్ ఆసరా నాలుగో విడత నిధులు మంజూరు కానున్న నేపథ్యంలో మండలంలో అర్హత గల సంఘాల బ్యాంకు ఖాతా నంబర్లు తప్పులు లేకుండా సేకరించాలని వెలుగు ఏపీఎం సనపల ప్రసాదరావు అన్నారు. మండల మహిళా సమాఖ్య భవనంలో గ్రామ సంఘం సహాయకులు, సిబ్బందితో బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. సంఘ సభ్యుల బయోమెట్రిక్ తీసుకోవడం, అంతర్గత అప్పులు వాడుకునే విధంగా మొబైల్ బుక్ కీపింగ్ ద్వారా ఆన్‌లైన్లో నమోదు చేయాలని సూచించారు. సమావేశంలో సీసీ మోహనరావు పాల్గొన్నారు.

రెయ్యిపాడులో 'వై ఏపీ నీడ్స్ జగన్'

వజ్రపుకొత్తూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజారంజక పాలన చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిన శ్రీనివాసరావు, మండల ప్రత్యేక ఆహ్వానితుడ ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ అన్నారు. రెయ్యిపాడులో ' వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. అనంతరం సంక్షేమ పథకాలు బోర్డును, కరపత్రాలను ఆవిష్కరించారు. ఎంపీడీవో ఈశ్వరమ్మ ఉన్నారు.

అక్కుపల్లి తీరంలో ఆత్మీయ సమ్మేళనం

వజ్రపుకొత్తూరు రూరల్: అక్కుపల్లి శివసాగర్ బీచ్‌లో గ్రీన్ ఆర్మీ ఆధ్వర్యంలో బుధవారం సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పరితపిస్తున్న సేవా సంస్థలు, కళాకారులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు, పాత్రికేయులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంతా కలిసి తీరంలో ఆటపాటలో సందడిగా గడిపారు. అనంతరం తీరంలో శ్రమదానం చేయటంతో పాటు పర్యావరణ పరిరక్షణపై స్థానికులకు అవగాహన కల్పించారు. గ్రీన్ ఆర్మీ సేవా సంస్థ అధ్యక్షుడు బోనెల గోపాల్, కార్యదర్శి తిరుమల, మహారణ, జగదీష్, అమ్మ రామక్రిష్ణ, సభ్యులు ఉన్నారు.

పేదల సంజీవిని 'ఆరోగ్యశ్రీ'

● వైఎస్సార్‌సీపీ టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి



ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి

సంతబొమ్మాళి: వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం పేద ప్రజలకు సంజీవనిలా మారిందని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. నూతనంగా మంజూరైన ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను పాలతలగాం సచివాలయం-2 పరిధిలోని ఆర్‌హెచ్‌పురం గ్రామంలోని లబ్ధిదారులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ పథకానికి ప్రాణం పోసింది దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అయితే.. దానిని మరింత బలోపేతం చేసింది సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రూ.25 లక్షల వరకు చికిత్స చేయించుకునేలా చర్యలు తీసుకోవడంతో పేదలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎంత పెద్ద వ్యాధి అయినా ఉచితంగా వైద్య సేవలు పొందవచ్చున్నారు. దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. విద్య, వైద్యంపై జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి ఎంతో శ్రద్ధ ఉందన్నారు. ప్రజలకు ఇంతగా మంచి చేస్తున్న అయన్ను 2024లో మళ్లీ సీఎంను చేయాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి, ఎంపీపీ మెరుగు రాజేశ్వరి, పీఏసీఎస్ అధ్యక్షుడు జగన్నాయకులు, స్థానిక సర్పంచ్ ఎన్ని మన్మథరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం.అప్పారావు, పి.రామకష్ణ, ఉప్పాడ లోకనాథం, సవరరాజు, అట్టాడ అప్పలనాయుడు, జోగి రాములమ్మ, నక్కట్ల సరేష్, ఎం.భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో సెమీ క్రిస్మస్ వేడుకలు

● వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు



రోగులకు కేక్, పండ్లు అందజేస్తున్న ప్రతినిధులు

టెక్కలి: వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో బుధవారం టెక్కలి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. మైనారిటీ సెల్ జిల్లా జనరల్ సెక్రటరీ కణితి అబ్రహం, కార్యదర్శి, సహాయ కార్యదర్శి వి.సుధాకర్, పి.డేవిడ్ మోహన్ ఆధ్వర్యంలో ముందుగా ఆస్పత్రి సూపరింటెండెంట్ బి.సూర్యారావు, చిన్న పిల్లల వైద్య నిపుణుడు మహారాజ్ చేతుల మీదుగా కేక్‌ను కట్ చేశారు. అనంతరం ఆస్పత్రిలోని రోగులకు కేకులు, పండ్లు పంపిణీ చేశారు. అలాగే ప్రసూతి విభాగంలో చిన్నారులకు దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో పాస్టర్ సంగమేష్, నర్సింగ్ సిబ్బంది నీలవేణి, అలెగ్జాండ పాల్గొన్నారు.

గణిత మేధావి రామానుజన్

ఇచ్ఛాపురం రూరల్:



రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

ప్రపంచ వ్యాప్తంగా గర్వించదగ్గ గణిత మేధావి రామానుజన్ అని మండల విద్యాశాఖాధికారి కురమాన అప్పారావు అన్నారు. ప్రపంచ గణిత దినోత్సవం సందర్భంగా బుధవారం బిర్లంగి తోటూరు ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని 12 పాఠశాలలకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. గణితంలో ఇన్ఫినిటీ సిరీస్, నంబర్ థియరీ, కంటిన్యూడ్ ప్రాక్షన్స్, గేమ్ థియరీ వంటి ఫార్ములాలను కనుగొని గణిత మేధావిగా గుర్తింపు పొందారని గుర్తు చేశారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన మ్యాథ్స్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది, కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.మల్లేశ్వరరావు, కె.వాసుదేవరావు, లెక్కలు మాస్టారు కె.తేజేశ్వరరావు, ఎస్ఎంసీ చైర్మన్ దుంప ప్రకాశ్, ఎంపీటీసీ సభ్యురాలు దక్కత ఏకాంబరీదేవి పాల్గొన్నారు.

సేవా సంస్థల భాగస్వామ్యం కీలకం

వజ్రపుకొత్తూరు రూరల్:



సమావేశంలో మాట్లాడుతున్న శాంతికుమారి

పర్యావరణ పరిరక్షణలో ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సేవా సంస్థల భాగస్వామ్యం కీలకమని వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళ విభాగం కమిటీ కార్యదర్శి రొణంకి శాంతికుమారి, అంబేడ్కర్ యూనివర్సిటీ పాలక మండలి సభ్యురాలు దానేటి పద్మజ, ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బళ్ల సుభాష్‌బాబు అన్నారు. గ్రీన్ ఆర్మీ సేవా సంస్థ ఆధ్వర్యంలో అక్కుపల్లిలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భావితరాలు ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలంటే ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం సామాజిక స్పృహతో గ్రీన్ ఆర్మీ సంస్థ ఉద్యమంలా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం అభినందనీయం అన్నారు. అనంతరం వక్తలకు మొక్కలను అందించి సన్మానం చేశారు. కార్యక్రమంలో అక్కుపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.పాపారావు, గ్రీన్ ఆర్మీ సేవా సంస్థ అధ్యక్షులు బొనేల గోపాల్ ఉన్నారు.

పౌష్టికాహారం పంపిణీకి చర్యలు



అయ్యవారిపేటలో కేంద్రాన్ని తెరిపించి సచివాలయ సిబ్బందికి సూచనలిస్తున్న సీడీపీవో నాగరాణి

ఇచ్ఛాపురం రూరల్: జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు మండలానికి సంబంధించి మంగళ, బుధవారాల్లో 80 అంగన్‌వాడీ కేంద్రాలను తెరిపించినట్టు సీడీపీవో పురాణం నాగరాణి తెలిపారు. ప్రస్తుతం అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు సమ్మెబాట పట్టిన నేపథ్యంలో చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు అందాల్సిన పౌష్టికాహారాన్ని పంచాయతీ కార్యదర్శులు ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బందిచే కేంద్రాలు తెరిపించి.. లబ్ధిదారులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. బుధవారం హరిపురం, లొద్దపుట్టి, బలరాంపురం, జగన్నాథపురం, అయ్యవారిపేట, బిర్లంగి, మశాఖపురం, తేలుకుంచి, బొడ్డఖాళీ, ఈదుపురం, డొంకూరు, పెద్దలక్ష్మీపురం అంగన్‌వాడీ కేంద్రాలను తెరిపించామని చెప్పారు. కార్యక్రమంలో ఏసీడీపీవో వై.లావణ్య, సూపర్‌వైజర్లు నీలవేణి, పుష్పలత, సూజత, లక్ష్మి, పల్లవీ ఉన్నారు.

వందో రోజుకు ప్రజా చైతన్య యాత్ర



జయకుమార్‌ను అభినందిస్తున్న ఎంపీపీ నిమ్మన దాస్

సోంపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 2024లో జరగనున్న ఎన్నికల్లో విజయం సాధించి మరోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాలని ఆకాంక్షిస్తూ ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం ఈదుముడి గ్రామానికి చెందిన కావూరి జయకుమార్ ఇడుపాలయలో ప్రారంభించిన పాదయాత్ర బుధవారానికి వందో రోజుకు చేరుకుంది. సోంపేట మండలంలో చైతన్య యాత్ర నిర్వహిస్తున్న అభిమానికి ఎంపీపీ నిమ్మన దాస్ కలిసి అభినందనలు తెలియజేశారు. ముఖ్యమంత్రి సుపరిపాలనను రాష్ట్రం వ్యాప్తంగా తెలిసే విధంగా చైతన్యయాత్ర నిర్వహించడం అభినందించదగ్గ విషయం అన్నారు. పలువురు పార్టీ నాయకులు కలిసి ఆయన్ను అభినందించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న యశోద

సోంపేట: ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద అన్నారు. పలాసపురం గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు తాము పండించిన ధాన్యాన్ని మధ్యవర్తులు, దళారీలు లేకుండా నేరుగా ఆర్‌బీకేల ద్వారా విక్రయించుకుకొని ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధరను పొందాలన్నారు. వ్యవసాయాధికారి బి.నర్సింహామూర్తి మాట్లాడుతూ.. ధాన్యం డబ్బులు 21 రోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయన్నారు. నాయకులు బి.రాజేశేఖర్, డీసీఎంఎస్ సిబ్బంది రాజేష్, గ్రామ వ్యవసాయ సహాయకురాలు జీవిత ఉన్నారు.

ఆదిత్య కళాశాలకు ఇంజిన్ అందజేత



కట్ సెక్షన్ ఇంజిన్‌ను ఆవిష్కరిస్తున్న కంపెనీ, కళాశాల ప్రతినిధులు

టెక్కలి: ఆటోమొబైల్ రంగంలో దిగ్గజం 'ఇసుజు' మెటార్స్ కంపెనీ టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల మెకానికల్ విద్యార్థుల కోసం కట్ సెక్షన్ ఇంజిన్‌ను కానుకగా అందజేసింది. సీఎస్ఆర్ కార్యక్రమాల్లో భాగంగా కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ రాజేష్ మిట్టల్, డీజీఎం కె.వేణుగోపాల్, మేనేజర్లు శివకుమార్ శుక్లా, మురళీ తదితరుల ఆధ్వర్యంలో బుధవారం ఇంజిన్‌ను కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ.. 2016 సంవత్సరం నుంచి తమ కళాశాలకు చెందిన విద్యార్థులు ఏటా ఇసుజు కంపెనీలో ఇంటర్న్‌షిప్, ఉద్యోగాల్లో చేరడం చేస్తున్నారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా కళాశాలకు చెందిన మెకానికల్ విభాగం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైన కట్ సెక్షన్ ఇంజిన్‌ను కానుకగా అందజేసినట్లు పేర్కొన్నారు. కంపెనీ ప్రతినిధులు ఎస్.నరేష్, రుమట్ సునాగా, కళాశాల కోశాధికారి టి.నాగరాజు, ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్ డి.ఆజాద్, మెకానికల్ హెచ్ఓడీ డి.శ్రీరాములు, అధ్యాపకులు శ్రీహరి, బి.ఎస్.శ్రీనివాసరావు, ఎం.వి.సంతోష్‌కుమార్ ఉన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ప్రయోజనం



ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

కంచిలి: ప్రకృతి వ్యవసాయం సాగుతో రైతులకు చక్కని ప్రయోజనం కలుగుతుందని మండల యాంకర్ టి.శివానందం పేర్కొన్నారు. కంచిలి పంచాయతీ పరిధి బలియాపుట్టుగ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో కూరగాయల సాగుపై రైతులకు బుధవారం అవగాహన కల్పించారు. 20 సెంట్ల భూమిలో ఏటీఎం విధానంలో కూరగాయల సాగు కోసం వివరించారు. అనంతరం దానిలో ఘనజీవామృతం వేసుకొని దుంప జాతి పంటలైన ముల్లంగి, కేరట్, బీట్రూట్, కూరగాయలైన టమాటా, వంగ, బెండ, చిక్కుడు తదితర పంటలతో అధిక దిగుబడులు పొందవచ్చునని చైతన్య పరిచి ప్రయోగాత్మకంగా రైతులకు చూపించి వివరించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది బి.పుష్ప, బి.రోహిణి, జి.మీనా పాల్గొన్నారు.

ఉద్యాన వర్సిటీ పాలకమండలి సభ్యుడుకి సత్కారం



లక్ష్మణ్‌ను సన్మానిస్తున్న వీసీ జానకీరాం

మందస: మండలానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన యూనివర్సిటీ పాలకమండలి సభ్యుడు బత్తిని లక్ష్మణ్‌ను గుంటూరుటౌన్ హార్టికల్చర్ రీసెర్చ్ కేంద్రంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో సత్కరించారు. 64వ బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సమావేశానికి హాజరైన ఆయనను వైస్ చాన్సలర్ డాక్టర్ టి.జానకీరాం దుశ్శాలువతో సన్మానించి గౌరవించారు. యూనివర్సిటీలో పని చేస్తున్న ఉద్యోగులకు డీఏ, పెన్షన్లు పెంచడానికి, ప్రమోషన్లు ఇవ్వడానికి, అకాడమిక్ లెవెల్ 13ఏ కింద 33 మంది ఎలిజిబుల్ చేయడం జరిగిందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులు తొందరగా పూర్తి చేయడానికి నిర్ణయించామన్నారు. శ్రీకాకుళం జిల్లాలోని ఉద్యానవన సమస్యలు చాన్సలర్ దృష్టికి తీసుకువచ్చినట్టు లక్ష్మణ్ చెప్పారు.

విశిష్టమైనది హిందూ ధర్మం



మాట్లాడుతున్న స్వామి శ్రీనివాసానంద సరస్వతి

మందస: హిందూ ధర్మం ఎంతో గొప్పదని, ఇది ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోందని సాధుపరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామి శ్రీనివాసానందసరస్వతి అన్నారు. మందసలో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భారతావని సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమన్నారు. ప్రపంచదేశాల్లో హిందుత్వానికి ప్రాధాన్యత పెరుగుతోందన్నారు. ధర్మమార్గంలో నడిస్తే అది తప్పక మనల్ని కాపాడుతుందన్నారు. ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవరచుకోవాలని పిలుపునిచ్చారు. మందస పురవీధుల్లో కోలాటం, గంగిరెద్దుల ఆట, భజనలు, వివిధ కళాకారుల ప్రదర్శనలతో శోభాయాత్ర జరిగింది. కార్యక్రమంలో సమరసతసేవా ఫౌండేషన్ జిల్లా సలహా సమితి సభ్యుడు బెస్త కామేశ్వరరావు, సంయోజక్ సీతారామశర్మ, జగన్నాథబెహరా, ప్రభాకర్‌పట్నాయిక్, హనుమంతు, బృందా, చల్ల రామారావు, ఊణ్ణ లలిత, రమేష్ ఉన్నారు.

సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలకు తరలిరండి:ఎమ్మెల్సీ దువ్వాడ

టెక్కలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి ఆధ్వర్యంలో గురువారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ తెలిపారు. టెక్కలిలో నిర్వహిస్తున్న జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులంతా టెక్కలి చేరుకుని రక్తదాన శిబిరంతో పాటు పలు సామాజిక కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

విజయ స్థూపం వద్ద వేడుకలు

ఇచ్ఛాపురం రూరల్: ముఖ్యమంత్రి జగన్ జన్మదిన వేడుకలను గురువారం లొద్దపుట్టి ప్రజా సంకల్పయాత్ర విజయ స్థూపం వద్ద నిర్వహిస్తామని వైఎస్సార్‌సీపీ మండల పార్టీ కన్వీనర్ పాతిర్ల రాజశుఖరరెడ్డి తెలిపారు. సమన్వయకర్త పిరియా సాయిరాజ్ ఆధ్వర్యంలో ఉదయం పది గంటలకు ధనరాజుల తులసమ్మ ఆలయం వద్ద పూజలు, పైలాన్ వద్ద కేక్ కట్ చేస్తామన్నారు.

వేడుకల్లో పాల్గొనండి..

నందిగాం: సీఎం జగన్ పుట్టినరోజును పురస్కరించుకుని నందిగాంలోని పార్టీ కార్యాలయం వద్ద కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సేవా కార్యక్రమాల్లో ప్రతిఒక్కరూ పాల్గొనాలని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి కోరారు.

వలంటరీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ పరిధిలో ఖాళీగా ఉన్న ఎనిమిది వలంటీర్ల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

అట్రాసిటీ కేసు నమోదు

కోటబొమ్మాళి: రేగులపాడు గ్రామానికి చెందిన పాతాల అనూషా ఫిర్యాదుపై ఆదే గ్రామానికి చెందిన కింజరాపు రమేష్‌పై అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై షేక్ మహమ్మద్ అలి బుధవారం తెలిపారు. మంగళవారం రాత్రి అనూషా, ఆమె తల్లి వరలక్ష్మిపై రమేష్ కర్రతో దాడి చేయడంతో పాటు కులం పేరుతో దూషించినట్టు ఫిర్యాదు అందినట్టు పేర్కొన్నారు.

దోకులపాడులో 'వికసిత్ పరిషత్' యాత్ర

వజ్రపుకొత్తూరు రూరల్: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొరాయి బాలక్రిష్ణ అన్నారు. డోకులపాడులో వికసిత్ భారత్ సంకల్ప యాత్రను బుధవారం నిర్వహించారు. ఎంపీడీవో ఈశ్వరమ్మ, ఈఓపీఆర్‌డీ తిరుమలరావు, నాయకులు, వైద్య ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

రాజారావుకు ఎన్విరాన్‌మెంట్ అవార్డు

సోంపేట: పలాసపురం గ్రామానికి చెందిన గార రాజారావు ఏయూ సైన్స్ కళాశాల జియాలజీ విభాగంలో సహాయ ఆచార్యులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈయన నేషనల్ ఎన్విరాన్‌మెంట్ అవార్డుకు ఎంపికయ్యారు. అవార్డును రాజారావుకు వర్సిటీ అధికారులు ప్రదానం చేశారు.

విద్యుత్‌ను ఆదా చేయాలి

కోటబొమ్మాళి: విద్యుత్ ఆదాపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని టెక్కలి ఈపీడీసీఎల్ కార్యనిర్వాహక ఇంజినీర్ జి.శంకరరావు అన్నారు. విద్యుత్ ఆదా వారోత్సవాల్లో భాగంగా కోటబొమ్మాళి హైస్కూల్‌లో విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలను బుధవారం నిర్వహించారు.
53 మంది పోటీల్లో పాల్గొనగా.. లజీమ్, కార్తిక, ద్రాక్షాయలు మొదటి మూడు స్థానాల్లో నిలిచి బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఎం డబ్బీరు గోవిందరావు, ఏడీ కె.విష్ణుమూర్తి, ఎల్ఐ రామారావు, డ్రాయింగ్ టీచర్ జి.పాపారావు పాల్గొన్నారు.